

## నీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టండి

**ఉపాధి హమి పథకంలో చేపట్టిన CC రోడ్లు, CC డ్రైన్స్ పూర్తి చేయాలి..**

**మొక్కల రక్షణకు సత్వర చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**

సూర్యాపేట ,మార్చి 11(వాయిస్ టుడే ప్రతినిధి) వేసవి దృష్ట్యా నర్సరీలు, నాటిన మొక్కల కు నీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూసమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరమంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత తో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జి.పి లలో ఉన్న నర్సరీలు, అలాగే నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. పశువులకు నీటి తొట్టి లు లలో నీటి వసతి కల్పించాలని అన్నారు. యం జి యన్ ఆర్ ఇ జి స్ క్రింద గ్రామాల్లో చేపట్టిన సి.సి.రోడ్లు, సిసి డ్రైన్స్ అన్ని పనులు మార్చి మసాంతం నకు పూర్తి చేయాలని, అలాగే మండలాలవారిగా పనుల పురోగతి వివరాలు తెలుసుకొని పనులకు సంబంధించి ఎఫ్.టి.ఓలు జనరేట్ చేయాలని సూచించారు. అదేవిదంగా ధరణిలో ఫిజికల్ ఫైల్స్ తహసీల్దార్ స్థాయి, ఆర్.డి.ఓ స్థాయి పరిశీలించి అక్కడే పరిష్కరించాలని కలెక్టర్ కి సంబంధించినవి పంపించాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలపై 25 దరఖాస్తులు అందాయని అలాగే ఇతర శాఖల నుండి 16 మొత్తం 41 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ. ఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.ఈ. ఓ అశోక్, డి.పి.ఓ సురేష్ కుమార్, డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో గల సర్వేనెంబర్ 242,277 లో నాటి ప్రభుత్వం 192 ప్లాట్లను ఏర్పాటు చేసి 179 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటి స్థలాల పంపిణీ చేశారు.



## కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రాన్ని అందజేత

కామారెడ్డి బ్యూరో మార్చ్ 11 (వాయిస్ టుడే) కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి పై అవిశ్వాస తీర్మానం కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్పర్సన్ జాహ్నవి పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు తమ సంతకాలతో కూడిన నోటీసును కలెక్టర్ కు అందించారు. అవిశ్వాస ప్రక్రియకు అనుమతించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇందూ ప్రియ, కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి, అన్వర్ అహ్మద్, చాట్ల వంశీకృష్ణ, రాజేశ్వర్, కన్నయ్య, షేరు, శంకర్ రావు, మామిండ్ల రమేష్, తేజప్ ప్రసాద్, వనిత, జహీరా బేగం, పైమా సుల్తాన్, యమీన్, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండారు నరేందర్ రెడ్డి



కామారెడ్డి బ్యూరో మార్చ్11 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా సంస్తాగత మార్పుల్లో భాగంగా కామారెడ్డి బీజేపీ నూతన కమిటీని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా నియమించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కామారెడ్డి పట్టణం లింగాపుర్ గ్రామానికి చెందిన బండారు నరేందర్ రెడ్డి నియమించారు.నరేందర్ రెడ్డి గతంలో ఎబివిపి కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్షుడిగా, కామారెడ్డి పట్టణ కార్యదర్శిగా, సికింద్రాబాద్ భాగ్ కన్వీనర్ గా, పాత బస్తీ జోనల్ ఇంఛార్జి గా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కో కన్వీనర్ గా, జిల్లా కన్వీనర్ గా భాధ్యతలు చేపట్టి, భారతీయ మజ్దూర్ సంఘ్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి గా, బి జె వై౦ జిల్లా ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేశారు.. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో భాధ్యతలు ఇచ్చినటువంటి అరుణా తారా , అందుకు కృషి చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేస్తానని పార్టి పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

# అందరినీ గౌరవించే ఆచారం యాదగిరిగుట్టకు ఉంది

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు హాజరవ్వడం శుభపరిణామని, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని దాదాపు గంటన్నర పాటు కలియ తిరుగుతూ దేవస్థానంలో భక్తులు ఎదుర్కొంటున్న పలు విషయాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు గత పాలకులు ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని ఇక్కడి ప్రజలు అనేక సందర్భాలలో నిలదీసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దేవాదాయశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రి కొండ సురేఖను అవమానించినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం తగదని ఆయన అన్నారు. అందరికీ సమానంగా గౌరవం అందించామని తెలిపారు.వారికి కేటాయించిన సీట్లు హెచ్చుతగ్గుగా ఉండడం లోపంగా చూయిస్తూ దుష్ప్రచారం చేస్తున్న నాయకులు,గమనించాలని సూచించారు.దేవస్థాన బ్రహ్మోత్సవాలకు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవ్వడం జీర్ణించుకోలేని కొందరు ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.

అదేవిధంగా వారం రోజుల్లో రివ్యూ సమావేశం నిర్వహించుకొని యాదాద్రి ఆలయానికి రావాల్సిన నిధులు తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కి కృషిచేస్తామన్నారు. దీంతో పాటు గాలిగోపురానికి బంగారు తాపడం,అదేవిధంగా హెూమం చేయాలని ముఖ్యమంత్రి కి తెలుపగ సానుకూలంగా స్పందించారాని తెలిపారు. యాదాద్రి ని యాదగిరిగుట్టగా పాత సాంప్రదాయం ప్రకారం పేరు మారుస్తామన్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి, మంత్రులు, రావడం చాలా సంతోషకరమన్నారు. కొంతమంది పని కట్టుకొని ఈ ప్రభుత్వం ప్రజా పాలనలో అభివృద్ధి వైపు వెళుతుందని ఓర్వలేక పలు విషయాలను లోపాలుగా వెతికి పెద్దగా చేసి చూపిస్తున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి కూడా కుర్చీ వేయడం జరిగిందని, కాకపోతే ఉన్న కుర్చీలో ఆ కుర్చీ చిన్నగా ఉండటం మిగతా కుర్చీలు పెద్దగా ఉండటం వల్ల అలా కనిపించిందని,ముందు వచ్చిన మంత్రులు ముందుగా కూర్చోవడం చివరగా వచ్చిన మంత్రి ఆ కుర్చీలో కూర్చోవడం వల్ల అలా కనిపించందని బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రతి ఒక్కరిని గౌరవించే ఆచారం యాదగిరిగుట్ట ఉందని ఉన్న కుర్చీలో ఒకటి చిన్నగా ఒకటి పెద్దగా ఉండటం వల్లే ఇలా జరిగిందని తెలిపారు.

## మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



హైదరాబాద్ : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీబీపేట, మాచారెడ్డి మండలాలలో ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

కామారెడ్డి బ్యూరో మార్చ్11 (వాయిస్ టుడె) సోమవారం కామారెడ్డి జిల్లాలో బీబీపేట, మాచారెడ్డి మండలాలలో ఉన్నత పాఠశాలలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల రిజిస్టర్ పరిశీలించారు విద్యార్థులతొ ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. బావి భారత పౌరులే రేపటి సమాజానికి దిక్సూచి అని అన్నారు. గురువు దేవుడితో సమానమని, ఉపాధ్యాయుడు విద్యార్థులకు మంచి విద్యను అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయుల నడవడికతో విద్యార్థుల నడవడిక ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

## ధరణి సమస్యలు సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలి

**భూ తగాదాలకు ఎక్కడ తావు ఇవ్వొద్దు..**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి...**



కామారెడ్డి బ్యూరో మార్చ్ 11 వాయిస్ టుడే : ధరణిలో రైతుల సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించి రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని ఎలాంటి భూ తగాదాలకు తావు ఇవ్వద్దని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకట రమణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు . సోమవారం కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఆర్డీవో, ఎంఆర్ఓ ల తో కామారెడ్డి క్యాంపు కార్యాలయములో శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమావేశమై ఆర్డీవో తహసిల్దార్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లో ఎలాంటి భు తగాదాలకు తావు ఇవ్వొద్దని, ధరణి సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్ పి సింధు శర్మ

కామారెడ్డి బ్యూరో మార్చ్ 11 (వాయిస్ టుడే) జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఎస్ అర్ ఫౌండేషన్ వారి సహకారంతో పోలీసు సిబ్బంది అవసరాల నిమిత్తం మినరల్ వాటర్ ప్లాంట్ ను సోమవారం ఎస్ పి సిందు శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు సిబ్బంది అవసరాల నిమిత్తం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంబించడమైందన్నారు.జిల్లా పోలీసు సిబ్బంది అందరూ ఈ వాటర్ ప్లాట్ ను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ కాజోల్ సింగ్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ కే. నరసింహారెడ్డి, డిఎస్పి నాగేశ్వరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్ మరియు సీఐలు, ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు ఎస్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



## లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ఇందూర్ పట్టణం రాజీవ్ గాంధీ ఆడిటోరియం లొ ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి /షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలొ ముఖ్య అతిథులుగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి, వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష నూటపాదహారు రూపాయలు పంపిణీ చేస్తుందని,ఈ చెక్కులు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అర్జీ పెట్టుకున్న అర్హులందరికీ వీలైనంత త్వరగా చెక్కులు విడుదల చేయాలనీ సూచించారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్న హామీ నెరవేర్చాలని ఆడబిడ్డలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు, ఈ రోజు నగరంలో అర్హులైన 895 మందికి చెక్కుల పంపిణీ జరుగుతుందని అందులో కల్యాణ లక్ష్మి 211, షాది ముబారక్ 684 పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు అనంతరం అర్హులైన వారికీ వారి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమం లొ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బిజెపి కార్పొరేటర్లు, నాయకులు ఎమ్మార్వోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పాన్ రక్షణ దుస్తులు (పి. పి. ఈ)పై అవగాహన...

**డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ - నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ జమ్మికుంట**

సైదాపూర్: మార్చి 11 (వాయిస్ టుడే) మండలంలోని గొడిషాల గ్రామంలో గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ - నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు సమన్వయకర్త పి.దమయంతి మరియు పియు మేనేజర్ సింధు మాట్లాడుతూ రైతులు క్షేత్ర ప్రదర్శన చేసి పురుగుల ఉధృతి ఎక్కువైనప్పుడే ఆ పురుగుకు సంబంధించిన ఒకే మందును మాత్రమే స్ప్రే చేయాలని, రెండు లేదా అంతకన్నా ఎక్కువ రకాల పురుగు మందులు కలిపి ( కాక్టైల్స్ ) స్ప్రే చేయరాదని,ఒకవేళ స్ప్రే చేస్తే రైతులకు పెట్టుబడి పెరుగును, శత్రు పురుగులు తమ రోగ నిరోధక శక్తి పెంచుకుంటాయని, పంట ఆరోగ్యం దెబ్బతిని పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది అని రెండు రకాల పురుగు మందులు కలిపి కంపెనీవారు కాంబినేషన్ రూపంలో మార్కెట్లో అందుబాటులో ఉన్న కాంబినేషన్ పురుగు మందులు పిచికారి చేసుకోవాలని, ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర పురుగు మందులు వాడరాదని, పురుగు మందులు పిచికారి చేసుకునేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, ప్రమాదశాత్తు మందు ద్రావణం మన శరీరం పై పడినట్లయితే ఈ మందు మన శరీరంలోకి ప్రవేశించే ఆస్కారం ఉంది. ఈ మందు ద్రావణం శరీర తలపై భాగం నుండి32%, నుదుటి నుండి 38%, చేతుల నుండి 46%, వేళ్ళ నుండి 9%, అరచేతి నుండి 13%, పొట్టనుండి 18%, కాళ్ల నుండి 14%, అతి ఎక్కువగా జననేంద్రియాల నుండి 100% మందు శరీరంలోకి వెళ్లే ఆస్కారం ఉంది. అందుచేత రక్షణ దుస్తులు అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కండ్లకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని, రైతులు %ఙూా%-138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదు.ఌ18 సంవత్సరాలు నిండిన వారే ప్రమాదకరమైన పనులు చేయాలని, రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,రైతులు తమ పంట యొక్క పెట్టుబడి వివరాలను పెట్టుబడి కార్డు (ఫ్. ఫ్. బి )లో రాసి భద్రపరుచుకోవాలి అని, పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.